నిరంతర విద్యకు 'ఉల్లాస్' ప్రోత్సాహం

ప్రజాశక్తి - మామిడికుదురు

మాట్లాడుతున్న ఎపిఎం వి.వెంకటరమణ

నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దేందుకు నిరంతర విద్యను ప్రోత్సహించడమే ఉల్లాస్ ఉద్దేశమని డిఆర్‌డిఎ ఎపిఎం విప్పర్తి వెంకటరమణ అన్నారు. మండల వెలుగు కార్యాల యంలో శనివారం ఉల్లాస్ కార్యక్ర మంలో భాగంగా వాలంటీర్లకు రెండు రోజులు శిక్షణ నిర్వహించారు. ప్రాథమిక, ఆర్థిక, డిజిటల్‌తో పాటు, ఆరోగ్య సంరక్షణ, కుటుంబ సంక్షేమం, తదితర అంశాలపై 200 మంది మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిసిలు దుర్గం నాగమణి, ఆనందబాబు, మహిళా సమాఖ్య ప్రతినిధులు బి.మల్లిక, బి. తులసీదేవి, రామలక్ష్మి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

పనికి మించిన భారం

- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల గగ్గోలు
- నిరంతర సర్వేలతో సతమతం
- పదోన్నతులకు నోచుకోని వైనం

ప్రజాశక్తి - రాజోలు

సచివాలయ వ్యవస్థ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తోంది. కానీ ఉద్యోగులపై పెరుగుతున్న పనిఒత్తిడి, అసంబద్ధమైన టార్గెట్లు ఈ వ్యవస్థ అసలు ఉద్దేశాన్ని దెబ్బతీస్తోంది. ప్రభుత్వ సేవలను, సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు చేర్చాలనే గొప్ప లక్ష్యంతో 2019లో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను అప్పటి వైసిపి ప్రభుత్వం ప్రారంభించి ంది. ఈ వ్యవస్థ ద్వారా ప్రజలకు 29 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 540 రకాల సేవలు అందు బాటులోకి వచ్చాయి. దీంతో గతంలో 'మీ సేవ' కేంద్రాల చుట్టూ తిరిగే తిప్పలు తప్పాయి. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా మారిన సచివాలయ ఉద్యోగులు కూటమి ప్రభుత్వం వచ్చాక తీవ్రమైన పని ఒత్తిడితో సతమ తమవుతున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా 319 వార్డు, 1271 గ్రామ సచివాలయాలు మొత్తంగా 1590 సచివాలయాల్లో 18 విభాగాల్లో 13,650 మంది సచివాలయ ఉద్యోగులు ఇబ్బందులకు గురౌతున్నారు.

జాబ్ చార్ట్‌కు మించిన పనులు

గతంలో సచివాలయ ఉద్యోగులు తమ జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహించేవారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, అదనపు పనుల భారం పెరిగిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సర్వేను సచివాలయ ఉద్యోగులకే అప్పగిస్తున్నారు. గతంలో వలంటీర్లు నిర్వహించిన పనులను కూడా ఇప్పుడు వీరే చూసుకోవాల్సి వస్తోంది.

అధికారుల వేధింపులు, టార్గెట్ల ఒత్తిడి

దిగువ స్థాయి అధికారుల నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు సచివాలయ ఉద్యోగులను టార్గెట్లతో వేధిస్తున్నారని జిల్లా గ్రామ సచివాలయం ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు ఆరోపిస్తున్నారు. జాబ్ చార్ట్‌కు సంబంధం లేని పనులను అప్పగించి, ప్రోగ్రెస్ పేరుతో ఒత్తిడి చేస్తున్నారు. వార్డు పరిపాలన కార్యదర్శులకు ఒకవైపు జియో ట్యాగింగ్ టార్గెట్లు ఇస్తూనే, మరోవైపు ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు చేయాలని బలవంతం చేస్తున్నారు. ఈ వసూళ్లను పెంచాలని తరచూ సమా వేశాలు నిర్వహించి ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేస్తున్నారు. ఇలాంటి నిరంతర ఒత్తిడి వల్ల ఉద్యోగుల ఆరోగ్యం దెబ్బతింటోందని, మానసిక ఒత్తిడి వారిని కుంగ దీస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టి సారించి, ఉద్యోగుల జాబ్‌చార్ట్‌కు అనుగుణంగా మాత్రమే పనులు అప్పగించాలి. పనిభారాన్ని తగ్గిం చి, మానసిక ప్రశాంతతను కల్పిం చగలిగితేనే సచివాలయ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేయ గలుగుతుంది. లేకపోతే 'ఎంప్లాయీస్ ఫ్రెండ్లీ గవర్నమెంట్' అనే నినాదం కేవలం ప్రకటనలకే పరిమితం అవుతోంది.

తాటిపాక సచివాలయం

ప్రధాన సమస్యలు

- ఉదయం 6గంటలకే పింఛన్ల పంపిణీకి వెళ్లాలి
- రాత్రి 6.30 గంటల తర్వాత కూడా అధికారులు సమావేశాలు నిర్వహించి గంటల తరబడి కూర్చోబెడుతున్నారు.
- సెలవు రోజుల్లో కూడా వీరికి విశ్రాంతి లేకుండా పనులు అప్పగిస్తున్నారు.
- ఒడిఎఫ్ సర్వే (బాత్రూమ్‌ల ఫొటోలు), ఆర్‌డబ్ల్యూఎస్ పల్స్ సర్వే (కుళాయిల ఫొటోలు), పి.4 సర్వే, పేదరిక నిర్మూలన సర్వే, విజన్ 2047 సర్వే వంటి అనేక రకాల సర్వేలు వీరిపై భారాన్ని పెంచు తున్నాయి.
- ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ, స్టిక్కర్లు అంటించడం, హౌస్ టూ హౌస్ జియో ట్యాగింగ్ వంటి అదనపు పనులు వీరిని ఒత్తిడికిగురిచేస్తున్నారు.

డిమాండ్‌కు అనుగుణంగా ఇసుక సరఫరా

కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో ఉన్న అన్ని ఇసుక స్టాక్ యార్డు నుంచి నిర్మాణ రంగ డిమాండ్ కనుగు ణంగా ఇసుకను సరఫరా చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ కమిటీ సభ్యులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశ సభ్యులతో నిర్వహించారు. ఇసుక యార్డులలో ఇసుక విక్రయాలు ఓపెన్ చేస్తో ఈనెల 16 నుంచి ఇసుక తవ్వకాల పునరుద్ధరణ వశిష్ట, గౌతమి నదులలో సెమీ మెకనైజుడ్, పట్టాభూములలో ఇసుక త్రవ్వకాల, ప్రస్తుతం ఉన్న అనుమతులు, పెండిం గ్ రీచ్ ల అంశాలపై ఆయన సమీక్షించారు.అదేవిధంగా స్టాక్ యార్డులో అందుబాటులో ఉన్న ఇసుక నిల్వలు, నిర్మాణరంగానికి డిమాండుకు అనుగుణంగా సరఫరా చేస్తూ నిర్మాణ రంగానికి ఎటువంటి ఆటంకం లేకుండా సభ్యులు పాటుపడాలన్నారు. స్టాక్ యార్డులో ఇసుక నిల్వలు స్టాక్ యార్డులలో ఉన్న ఇసుక నిల్వలు సంపూర్ణ పరిమాణం, ధర వివరాలు ప్రతి రోజూ భూ గర్భ గనులు శాఖ అధికారిక వెబ్ సైట్లో అప్‌డేట్ చేస్తూ పారదర్శకంగా ఇసుక సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రతి కస్టమర్‌కు రోజువారీ పరిమితి ప్రకారం ఇసుక సరఫరా చేయాలన్నారు. తద్వారా ఎక్కువ మందికి లబ్ధిపొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణ రంగానికి ఇసుక డిమాండ్ ప్రకారం నిర్మాణ రంగంలో పెరుగుతున్న ఇసుక డిమాండును తీర్చేందుకు తక్షణ ఇసురీచ్‌లు అన్వేషించాలన్నారు. ఈనెల 16 నుంచి అనుమతులు ఉన్న 27 రీచులలో ఇసుక తవ్వకాలు పునరుద్ధరణకు ఆదేశాలు ఇవ్వనున్నారు. బల్క్ బుకింగ్ విధానం ద్వారా భారీ నిర్మాణ ప్రాజెక్టులకు ఇసుకను పొందవచ్చున్నారు. జిల్లా స్థాయి కమిటీ స్టాక్ యార్డుల నిర్వహణ, సరఫరా, ట్రాన్స్పోర్ట్, ధర నియంత్రణ బాధ్యతలను కమిటీ సక్రమంగా నిర్వహణ చాలన్నారు కార్యక్రమంలో జిల్లా భూగర్భ గనుల శాఖ సహాయ సంచాలకులు ఎల్.వంశీధర్‌రెడ్డి, ఆర్‌డిఒలు కె. మాధవి, పి.శ్రీకర్, డి.అఖిల, డిపిఒ శాంతలక్ష్మి, జిల్లా రవాణా అధికారి డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాలికా దినోత్సవ ముగింపు సభ

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని డాక్టర్ చెలికాని రామారావు స్మారక భవనంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం ముగింపు సభ శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం పాల్గొని ప్రసంగిం చారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తుం డడం శుభపరిణామం అన్నారు. తల్లి/తండ్రి లేని 125 మంది విద్యార్థులను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా దత్తత తీసుకొని వారికి ఉద్యోగం వచ్చేవరకు చదివిస్తున్నా మన్నారు. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సహకారంతో అనారోగ్యంతో బాధపడే వారికి కార్పొరేట్ ఆసుపత్రిలో సైతం వైద్యం అందేలా కృషిచేస్తున్నామన్నారు. ఆరో గ్యపు అలవాట్లు, జీవ నశైలి అలవర చుకో వడం ద్వారా మంచి ఆరోగ్యం పొందవ చ్చునన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదం శెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు మాట్లాడుతూ బాలికలు పోషకాహారం తీసుకుని శారీర కంగా, మానసికంగా దృఢంగా ఉండా లన్నారు. విద్యార్థినులు లక్ష్యాని ఏర్పాటు చేసుకొని దాని సాధనకు కృషి చేయాలన్నారు. వాసంశెట్టి సత్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం చేశారు. వ్యాసరచన పోటీల్లో విజే తలకు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ , మేడిశెట్టి సూర్యనారాయణ, చందమామ వాసు,కంచుమర్తి బాబు రావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ వి. వరాహలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌కార్డ్ ఉంటే ఇకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

గ్రామసభలో మాట్లాడుతున్న ఎపిడి నాని

జాబ్‌కార్డు ఉన్న ఉపాధి హామీ కూలీలు ప్రతి ఒక్కరూ ఇకెవైసి చేయిం చుకోవాలని ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఎపిడి కంఠం శెట్టి నాని, జెఇ రవి కుమార్ అన్నారు. శనివారం కపిలే శ్వరపురం మండల పరిధి వాకతిప్ప, నాగుల చెరువు గ్రామ పంచా యతీ కార్యాలయాల వద్ద నిర్వహించిన ఉపాధి హామీ గ్రామ సభల్లో 2026 - 2027 ఆర్థిక సంవత్సరం సంబంధించి గ్రామాల్లో గుర్తించిన ఉపాధి హామీ పనుల నివేదికను ఆయా ఫీల్డ్ అసిస్టెంట్లు తణుకు గణేష్, రాజేశ్వరి గ్రామ సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎన్‌ఆర్ ఇజిఎస్ ఎపిడి కె.నాని మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో జాబ్ కార్డు కలిగిన ఉపాధి కూలీలు ప్రతి ఒక్కరూ ఫీల్డ్ అసిస్టెంట్ లాగిన్‌లో తప్పనిసరిగా ఇకెవైసి చేయిం చుకోవాలని అన్నారు. వాకతిప్ప గ్రామ ంలో 65 పనులను నాగుల చెరువు గ్రామంలో 35 పనులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ పనుల వివరాల నివేదికను ఉన్నతాధికారులకు తెలియ జేయునట్లు జెఇ రవికుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఆయా గ్రామ సభల్లో గ్రామ సర్పంచ్ కొరిపెల్ల వెంకట నాగస్రవంతి, గ్రామ కార్య దర్శులు పి.వెంకటేష్, ఎం.కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్లు టి.గణేష్, రాజేశ్వరి, మేట్లు, ఉపాధి కూలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - ఆలమూరు

రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి దండంగి మమత వ్యాఖ్యానించారు. వైజాగ్ వేదికగా గూగుల్ డేటా సెంటర్ రావడం రాష్ట్ర చరిత్రలో మేలి మలుపుగా నిలుస్తుందన్నారు. ఆమె శనివారం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర అభివద్ధి కోసం కంపెనీలు, పెట్టుబడులు తీసుకురావడానికి నిరంతరం శ్రమిస్తుందన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సమాన అభివద్ధి జరిగేలా కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు.

బస్టాండ్ పునరుద్ధరణకు కొనసాగిన దీక్ష

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నిరుపయోగంగా ఉన్న ఆర్‌టిసి బస్టాండ్‌ను పునరుద్ధరించి, బస్సులను నడపాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చికురుమిల్లి రవికుమార్ చేస్తున్న రిలే దీక్షకు పిడిఎస్‌యు, ప్రజా సంఘాలు సంఘీభావం తెలిపాయి. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సమైఖ్యాంధ్ర శిబిరం వద్ద రవి కుమార్ చేస్తున్న రిలే దీక్షలు శనివారం ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు జిల్లా పిడిఎస్ యు నాయకుడు రేవు తిరుపతి రావు తో పాటు, సిపిఎం బందం మరియు ఐ పోలవరం మండలం మాలమహానాడు నాయకులు సంఘీభావం తెలిపారు. నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌కు బస్సుల రాకపోకలు పునరుద్ధరించాలని లేని పక్షంలో అన్ని ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రవికుమార్‌కు సంఘీభావంగా సిపిఎం మండల కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ, మాలమహానాడు నాయకులు వి.శ్యాంప్రసాద్, ఎం వి.సూర్జమ్, ఎన్.ఆనంద్, సత్తిబాబు, ఎం.సుధాకర్, నానిబాబు, ఎస్.శివ శంకర్, నీలం చినబాబు తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

రవికుమార్‌కు మద్దతు తెలుపుతున్న వివిధ సంఘాల నాయకులు

డివిజన్లో 78 బాణసంచా దుకాణాలకు లైసెన్స్‌లు

ప్రజాశక్తి - రామచంద్రపురం

దీపావళి పండుగను పురస్క రించుకుని రామచంద్రపురం డివిజన్ లో బాణసంచా సామగ్రి విక్రయించుకునేందుకు 78 లైసెన్సులు మంజూరు చేశామని రామ చంద్రపురం ఆర్‌డిఒ డి.అఖిల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండపేట టౌన్‌లో 25 షాపులు, మండపేట రూరల్ 7 షాపులు, రామచంద్రపురం పట్టణంలో19, రామ చంద్రపురం రూరల్ 14, కపిలేశ్వరపురంలో 7, రాయవరంలో-0, కె.గంగవరం మం డలంలో 6 మొత్తం 78 తాత్కాలిక బాణ సంచా అమ్మకం దుకాణములకు లైసెన్సు లు మంజూరు చేసినట్లు ఆర్‌డిఒ వివరించారు. లైసెన్స్ నిబంధనల ప్రకారం వ్యాపారులు అగ్నిప్రమాదాలు జరగకుండా నివారణ పరికరాలు, వాటర్ టాంక్, ఇసుక బక్కెట్లు మొదలగు పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ సం ఘటనలు జరగకుండా నిబంధనల ప్రకారం ముందస్తు చర్యలు చేపట్టాలని ఆర్‌డిఒ ఈ సందర్భంగా వివరించారు.18 సంవత్సరాల వయసులోపు వారిని పని నిమిత్తం నియమించకూడదని తెలిపారు.

బాణసంచా విక్రయించే సమయాలు ఇవీ..

బాణసంచా సామగ్రి విక్రయిం చుకునేందుకు ఈ నెల 19న ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు, 20వ తేదీన ఉదయం 6 గంటల నుంచి రాత్రి 6.00 గంటల వరకు మాత్రమే అమ్మకాలు కొనసాగించాలని ఈ సందర్భంగా ఆర్‌డిఒ అఖిల ఆదేశాలు జారీ చేశారు.

ఉత్సాహంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

సైకిల్ ర్యాలీలో కలెక్టర్, ఎంఎల్‌ఎ,ఇతర ఉన్నతాధికారులు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం:** స్థానిక కొంకాపల్లి పురపాలక సంఘ ఉన్నత పాఠశాల నందు స్వచ్ఛాంధ్రలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం వాహనాల కాలుష్యం నివారించాలనే నినాదంతో సైకిల్ ర్యాలీని ఎంఎల్‌ఎ, కలెక్టర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మున్సిపల్ కమిషనర్, అముడా ఛైర్మన్‌లు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌ఎ ఆనందరావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, కమిషనర్ నిర్మల్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో సర్పంచ్ శ్రీదుర్గ, ఎంపిటిసి సభ్యురాలు దోనిపాటి బాలమ్మ మొక్కలు నాటారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, సొసైటీ ఛైర్మన్ మంచెం బాలకృష్ణ, నీటి సంఘ అధ్యక్షుడు నల్లా సత్య నారాయణ, వైసిపి నాయకుడు జొన్నాడ చిన్ని, హెచ్‌ఎం జి.కనకదుర్గ, పంచాయతీ కార్యదర్శి ఎండి.షెహన షా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** పట్టణంలోని మోడరన్ విద్యాసంస్థలలో మునిసిపల్ కమిషనర్ కెవిఆర్.రాజు ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పాలపర్తి శ్వేతా మధు, మాజీ కౌన్సెలర్ అల్లం శ్రీనివాస్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు, ఇంటర్ ప్రిన్సిపల్ సిహెచ్.రాజేష్, వైస్ ప్రిన్సిపల్ పిఎస్.ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సిహెచ్.శ్రీనివాస్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు. **అయినవిల్లి:** పోతుకుర్రు పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ సిబ్బంది, దీవెన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సయ్యపరాజు సుబ్బలక్ష్మి, దీవెన ఫౌండేషన్ ఛైర్మన్ గుమ్మళ్ల శ్రీనివాస్ సాగర్, మద్దెల రామకృష్ణ, పి. వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా పలు అంశాలపై ఆలమూరులో ఎంపిడిఒ ఎ.రాజు ఆధ్వర్యంలో వినూత్న ప్రదర్శనతో ప్రచారం చేశారు. అలాగే అక్టోబర్ మాసం అంతా థీమ్ - క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం తో చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా, వార్డ్ సభ్యులు రామానుజుల శేషగిరిరావు, ఏపీఎం వి.ఎన్.సత్తిబాబు, కార్యదర్శి కె.మోక్షాంజలి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ఆత్రేయపురం**: లొల్ల గ్రామంలో స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు పాల్గొని మాట్లాడారు. సైకిల్ వాడకంతో మనతో పాటు పర్యావరణానికి ఆరోగ్యం ఉంటామని గ్రామమంతా సర్పంచ్ కాయ జగన్నాథంతో సైకిల్ తొక్కుతూ అవగాహన కల్పించారు. **కొత్తపేట:** ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డిసిహెచ్.పాపారావు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కొత్తపేట విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.పెద్దిరాజు, వైస్ ప్రిన్సిపల్ టి.రమాదేవి, అధ్యాపకులు, డాక్టర్. జి.శ్రీనివాసులు, డాక్టర్ కె.అంకమరావు, డాక్టర్.కె.సత్యనారాయణ, సిహెచ్.నాగరాణి, విద్యార్థులుతదితరులు పాల్గొ న్నారు. అనంతరం సైకిల్ ర్యాలి నిర్వహించారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక డిగ్రీ కళాశాలలో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ప్రభాకర్, వైస్ ప్రిన్సిపల్ కె.చిట్టిబాబు, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ లక్ష్మీ తులసి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గొల్లవిల్లిలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ శ్రీదుర్గ

రామచంద్రపురం మోడరన్ కళాశాల్లో విద్యార్థులకు అవగాహన

ముగిసిన బ్రహ్మోత్సవాలు

చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు 9వ రోజు శనివారం ఘనంగా ముగిశాయి. కార్యక్రమాలను తిలకించేందుకు రాష్ట్రం నలు మూలలు కాకుండా ఇతర రాష్ట్రాన్ని యాత్రికులు తరలివచ్చారు. స్వామివారికి అర్చకులు చక్రస్నానం గౌతమీ గోదావరి తీరాన నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిసి నల్లం సూర్యచక్రధర్‌రావు బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు.ఎస్ఐ ఎస్.రాము తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

ముమ్మిడివరం లో జెవివి ఆధ్వర్యంలో లో చెకుముకి ప్రశ్నపత్రం విడుదల

జెవివి ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా చెకుముకి సైన్స్ సంబరాలు శనివారం నిర్వహించారు.నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో జెజెవి వేదిక అధ్యక్ష, కన్వీనర్ లు జనిపల్లి సత్యనారాయణ, నేరేడుమిల్లి అబ్బులు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ సంబరాల పోటీ పరీక్షల ప్రశ్నా పత్రాలను జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు కార్యదర్శి మరియు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ అధికారి బీర హనుమంతరావు లాంఛనంగా ఆవిష్కరించారు. అబ్బులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను 26 యూనిట్స్ గా విభజించడం జరిగిందని, 372 పాఠశాలల నుండి 26850 మంది 8, 9,10 తరగతులకు చెందిన విద్యార్థులు చెకుముకి సైన్స్ సంబరాల పోటీ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. నేటి నుండి పాఠశాల స్థాయి పరీక్షలు నిర్వహించి, నవంబర్ 1 న మండల స్థాయి పరీక్ష నిర్వహిస్తామన్నారు.నవంబర్ 23 న జిల్లా స్థాయి పరీక్ష నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జె వివి ప్రధాన కార్యదర్శి పివివి ప్రసాద్, చెకుముకి కో కన్వీనర్ పెదపాటి నరసింహారావు, కె వివి సత్యనారాయణ మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** జెవివి ఆధ్వర్యంలో మామిడికుదురులోమండల స్థాయి చెకు ముఖి టాలెంట్ టెస్ట్ జరిగింది. మండల ప్రధాన కార్యదర్శి సూరుమేను శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ పరీక్ష నిర్వహించారు. **రాజోలు:** మొదటి స్థాయి పాఠశాల స్థాయి చెకుముకి సైన్సు సంబరాలు ఈ రోజు విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, కరెస్పాండంట్స్, ఉపాధ్యాయులు అందరి సహకారంతో జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు సి.హెచ్ తులసీ రావు, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.వి.వర ప్రసాద్,మలికిపురం మండల అధ్యక్షుడు టి. చిట్టిబాబు,కార్యదర్శి కె.సునీల్ బాబు , మల్లేశ్వరరావు, బేతినీడి శ్రీనివాస్ మలికిపురంమండలం లో ఘనంగా నిర్వహించారు.

కార్టూ'నిజం'

యుటిఎఫ్‌లో పలువురి చేరిక

ప్రజాశక్తి - అయినవిల్లి

యుటిఎఫ్‌లోకి ఆహ్వానిస్తున్న జిల్లా,మండల నాయకులు

ఇతర ఉపాధ్యాయ సంఘాలలో మం డల స్థాయి నాయ కులుగా కొనసాగుతున్న నేతలు తమ పదవులకు రాజీనామా చేసి అయినవిల్లి మండ లం శాఖ యుటిఎఫ్‌లో చేరారు. శనివారం యుటిఎఫ్ జిల్లా నాయకులు ఆధ్వర్యంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన రెండు ప్రధాన ఉపాధ్యాయ సంఘా లలో జిల్లా, మండల స్థాయిలో నాయ కులుగా పనిచేస్తున్న కాకర బాలకృష్ణ, కె.శ్రీలత తమ పదవులకు రాజీనామా చేసి యుటిఎఫ్‌లో చేరారు. యుటిఎ ఫ్‌లో చేరిన వీరికి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ఇతర ఉపాధ్యాయ సంఘాలలో పనిచేస్తున్న తాము యుటిఎఫ్ సిద్ధాంతాల పట్ల, విధానాల పట్ల ఆకర్షితులమై చేరామన్నారు. ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పట్ల రాజీలేని సమరశీల పోరాటాలు చేస్తున్న యుటిఎఫ్‌లో చేరడం గర్వంగా ఉందన్నారు. యుటిఎఫ్ అయినవిల్లి మండల అధ్యక్షులు టిబి. ఈశ్వరరావు మాట్లాడుతూ యుటిఎఫ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఇతర సంఘాలలో క్రియాశీలకంగా పని చేస్తున్న నాయకులు యుటిఎఫ్‌లో చేరడం పట్ల సంతోషంగా ఉందన్నారు. యుటిఎఫ్‌లో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం మరింత ఉత్సాహంగా పని చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎఫ్‌డబ్ల్యూఎస్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి బి.సందీప్, యుటిఎఫ్ నాయకులు ఎం.కిరణ్‌తేజ, ఎం.సూర్య నారాయణ, ఎండి గౌస్ మొహి యుద్దిన్, బి.సత్యనందరావు పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - మామిడికుదురు

పాశర్లపూడిలంక, లూటుకుర్రు గ్రామాలలో శనివారం రచ్చబండ నిర్వహించి వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. వైసిపి పి.గన్నవరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరి ంచడాన్ని నిరసిస్తూ కోటి సంతకాలు సేకరించి కూటమి ప్రభుత్వానికి కన్ను విప్పు కలిగిద్దామని పిలుపునిచ్చారు. వైసిపి మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాము అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు చింతలపాటి శ్రీనివాసరావు, మాజీ ఎంఎల్‌ఎ పాముల రాజేశ్వరి దేవి, జడ్‌పిటిసి మాజీ సభ్యుడు బూడిద వరలక్ష్మి, మందపాటి కిరణ్‌కుమార్, తులా గోపాలకష్ణ, మట్టపర్తి శివ, జక్కంపూడి వాసు, బాలం రమేష్ తది తరులు పాల్గొన్నారు

బాధితులకు పలువురి పరామర్శ

కలుషితాహారం తిన్న 20 మందికి అస్వస్థత

ప్రజాశక్తి - అంబాజీపేట

బాధితులను పరామర్శిస్తున్న ఎంఎల్‌ఎ గిడ్డి

అంబాజీపేటలోని ఒక హోటల్ నుంచి టిఫిన్ తిని అస్వస్థకు గురై చికిత్స పొందుతున్న వారిని ఎంఎల్‌ఎ గిడ్డి సత్యా నారాయణ, డిఎంహెచ్‌ఎ డాక్టర్ దుర్గాదొర శనివారం పరామర్శించారు. వివరాలు ఇవి.. మాచవరానికి చెందిన కార్మికులు హోటల్ నుంచి టిఫిన్ తెప్పించుకొని అస్వస్థకు గురైన సంఘ టన బుధవారం, గురువారాల్లో చోటు చేసుకుంది. వీరంతా చికిత్స కోసం అంబాజీపేట పిహెచ్‌సి, ప్రయివేటు ఆసుపత్రిలో, అమలాపురం ప్రయివేటు ఆసుపత్రులో సుమారు 20 మంది పైగా చికిత్స పొందుతున్నారు. బాధితులను శనివారం ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ, జిల్లా వైద్యాధికారి దుర్గాప్రసాద్, తహశీల్దార్ చినబాబు పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని చికిత్సకు అయ్యే ఖర్చును ప్రభుత్వం ద్వారా చెల్లిస్తామని బాధిత కుటుంబాలకు ఎంఎల్‌ఎ గిడ్డి భరోసా ఇచ్చారు. బాధితులు అంబాజీపేట యునైటెడ్ ఆసుపత్రిలో 13 మంది, అమలాపురం యాపిల్ ఆసుపత్రిలో ఇద్దరు, చిరంజీవ నర్సింగ్ హోమ్‌లో నలుగురు, అంబాజీపేట పిహెచ్‌సిల్లో ఒకరు చికిత్స పొందుతున్నాని డిఎంహెచ్ఒ తెలిపారు.

మాజీ ఎంపీ అనురాధ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - అల్లవరం

శుభాకాంక్షలు తెలుపుతున్న వైసిపి నాయకులు

అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనం గా నిర్వహించారు. అల్లవరం మం డలం మొగళ్లమూరులోని క్యాంపు కార్యాలయంలో చింతా అను రాధను శనివారం ప్రజాప్రతి నిధు లు, వైసిపి నాయకులు, కార్య కర్తలు, ప్రజలు, శ్రేయోభి లాషులు మర్యాద పూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సిలు కుడుపూడి సూర్య నారాయణ, బొమ్మి ఇజ్రాయిల్, నాయకులు చెల్లుబోయిన శ్రీను, ఎంపిపిలు ఇళ్ల శేషారావు, జడ్‌పిటిసి సభ్యులు కొనుకు గౌతమి, గెడ్డం సంపతరావు, షేక్ అబ్దుల్ ఖాదర్, అన్నపూర్ణ, కొనుకు బాపూజీ, గొల్లపల్లి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

చీటీల పేరుతో ఘరానా మోసం

ప్రజాశక్తి - పెద్దాపురం

చీటీల పేరుతో పలువురి నుంచి సుమారు రూ.2 కోట్ల వసూలు చేసి పరారైన ఘరానా మోసగాడి ఉదాంతం శనివారం వెలుగులోకి వచ్చింది. మండలంలోని జి.రాగంపేట గ్రామానికి చెందిన ఎలుబండి చక్రపాణి చీటీల పేరుతో పలువురి నుంచి డబ్బు వసూలు చేశాడు. అనంతరం గ్రామాన్ని వదిలి ఏలేశ్వరం పట్టణానికి వెళ్లిపోయాడు. దీంతో అతని నుంచి తమ డబ్బును ఇప్పించాలని శనివారం పలువురు బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తమ ఆర్థిక అవసరాలు తీరుతాయనే ఆశతో చక్రపాణికి నెలవారి చీట్లు వేశామన్నారు. సుమారు రూ.2 కోట్ల వరకూ చెల్లించామని, అతను ఉన్నఫలంగా ఊరు విడిచిపోయాడని తెలిపారు. చక్రపాణికి గ్రామంలో సొంత ఇల్లు, పొలం ఉన్నందున అతనిని రప్పించి వాటి ద్వారా తమ సొమ్మును రికవరీ చేయాలని ఎస్ఐ మౌనికను కోరారు.

యువకుని దారుణ హత్య

ప్రజాశక్తి - కాకినాడ

ఒక యువతి విషయంలో చోటు చేసుకున్న వివాదం ఒక యువకుని దారుణ హత్యకు దారితీసింది. శనివారం టూ టౌన్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... రూరల్ మండలం ఇంద్రపాలెంలో గంట సామ్యూల్‌రాజు(17) తల్లి సత్యవేణితో కలిసి నివసిస్తున్నాడు. సెల్‌ఫోన్ షాపులో పని చేస్తున్నాడు. అదేవిధంగా సాంబమూర్తినగర్‌కు చెందిన అభివర్ధన్, మాధవనగర్‌కు చెందిన శ్రీను, మృతుడు సామ్యూల్‌రాజు మంచి స్నేహితులు. గతంలో అభివర్ధన్ ఒక అమ్మాయిని ప్రేమించగా ఆ అమ్మాయి మరోవ్యక్తిని వివాహం చేసుకునేందుకు రాజు సహకరించాడని అభివర్ధన్, శ్రీనులు రాజుతో తరచూ గొడవలు పెట్టుకునేవారన్నారు. ఇటీవల ఆర్‌టిసి బస్టాండ్ వద్ద రాజుతో వారిద్దరు గొడవ పడ్డారు. అభివర్ధన్, శ్రీను మృతుడు గంట సామ్యూల్‌రాజ్‌పై కోపం పెంచుకొని హత్య చేసేందుకు ప్రణాళికను రచించారు. శుక్రవారం రాత్రి శామ్యూల్ రాజును చీడిల పొర ఇసుక డంపింగ్ యార్డ్ వద్ద మద్యం సేవించేందుకు పిలిచారు. మద్యం సేవిస్తూ బీరు బాటిల్స్‌ను బద్దల కొట్టి సామ్యూల్‌రాజు పీకను వారిద్దరూ కోసి హత్య చేశారు. శుక్రవారం రాత్రి ఎంతకూ రాజు రాకపోవడంతో తల్లి అతని సెల్‌ఫోన్‌కు ఫోన్ చేసింది. అయితే ఫోన్ స్విచాఫ్ అయింది. ఈ నేపథ్యంలోనే శనివారం ఉదయం చీడిల పొర వద్ద రక్తమడుగులో రాజు ఉండడాన్ని గమనించిన తల్లి సత్యవేణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన ఇంటి నుంచి శుక్రవారం రాత్రి అభివర్ధన్, శ్రీను తన బిడ్డ రాజును తీసుకెళ్లినట్లు పోలీసులకు తెలిపింది. దీంతో టూ టౌన్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ బాణసంచా తయారీదారులకు రిమాండ్

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామ శివారు చిక్కాల రోడ్డులో అనుమతి లేకుండా బాణాసంచాను పెద్ద ఎత్తుశ్రీ తయారు చేయడానికి సిద్ధపడుతున్న వారిని ఎస్ఐ కె.నరేంద్ర సిబ్బంది దాడి చేసిన బాణసంచాను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో అరెస్టు చేసిన మట్టా శివనారాయణ, ఆతుకూరి వేణుగోపాలకృష్ణ, దొనక మురళి, పల్లెల రవికుమార్, పోకనాటి సూరిబాబును నిడదవోలు కోర్టుకు రిమాండ్ నిమిత్తం తరలించినట్టు తెలిపారు. వారికి 15 రోజులు రిమాండ్ విధించారని తెలిపారు.

చోరీల కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - గోకవరం

గోకవరం డ్రైవర్స్ కాలనీలో చోరీలకు పాల్పడుతున్న మేకల అనిల్ కుమార్, గారాడ నితిన్‌ను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం రాజమహేంద్రవరం కోర్టుకు తరలించినట్టు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై రౌడీ షీట్లు తెరుస్తామని ఎస్ఐ హెచ్చరించారు..

రూ.2.22 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతిలో ఉన్న శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ రూపాల్లో రూ.2.22 లక్షల ఆదా యం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,47,150, అన్నదాన విరాళాల ద్వారా రూ.54,035, కేశ ఖండన ద్వారా రూ. 4,240, తులాభారం ద్వారా రూ.50, లడ్డూ ప్రసా దం ద్వారా రూ.16,845, కానుకుల ద్వారా రూ.101 వెరసి రూ.2,22,421 ఆదాయం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు, అధికారులు, స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రతినిదులు పాల్గొన్నారు.

నరసింహారావు దంపతులను సత్కరిస్తున్న ఆలయ చైర్మన్ రాంబాబు

జనార్ధన స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - ఆలమూరు

ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీజనార్ధన స్వామి ఆలయ అభివృద్ధి కృషి చేస్తానని వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవ స్థానం మాజీ ఛైర్మన్, గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ కరుటూరి నరసింహారావు అన్నారు. స్వామివారిని నరసిం హారావు, విశ్వేశ్వరి దంపతులు శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ ఛైర్మన్ భైరిశెట్టి రాంబాబు ఆలయ మర్యాదలతో ఘన స్వాగ తం పలికారు. అర్చకులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు స్వామివారికి పూజలు చేశారు. కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ వంటి పల్లి సతీష్, ఏఎంసి మాజీ ఛైర్మన్ ఈదల నల్లబాబు, నెక్కంటి ప్రసాద్, బొబ్బ రామ సుబ్రహ్మణ్యం, చిన్నం సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాలకు అనుమతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలో 63 బాణసంచా దుకాణాలకు అనుమ తులు మంజూరు చేసినట్లు తహశీల్దార్ పి.త్రినాధరావు తెలిపారు. సుంకరపాలెంలో 38, నీలపల్లిలో 13, తాళ్లరేవులో 9, జి.వేమ వరంలో 3 దుకాణాలకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. సుంకరపాలెంలోని రవి జూనియర్ కళాశాల ప్రాంతంలో ఉన్న బహి రంగ ప్రదేశంలో మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు.

వల్లూరు ప్రాథమిక పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

ఘనంగా ముందస్తు దీపావళి సంబరాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో శనివారం ముందస్తుగా దీపావళి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీపావళి రోజులు టపాసులు కాల్చడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. **కపిలేశ్వరపురం:** మండలంలోని వల్లూరు ప్రాథమిక పాఠశాలలో శనివారం దీపావళి ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆనవాయితీ ప్రకారం విద్యార్థినీ విద్యార్థులు ఆనందంతో టపాసులు మతాబులు వెలిగించి సంబరాలు జరుపుకున్నారు. రంగవల్లుల మధ్య వెలిగించిన దీపాలు ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో హెచ్ఎం చిట్టూరి వెంకట శ్రీధర్, ఉపాధ్యాయులు సుబ్బారావు, రామతులసి, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **ఆలమూరు:** మండల కేంద్రంలోని శ్రీ సిద్ధార్థ పాఠశాలలో దీపావళి వేడుకలు డైరెక్టర్ కె.ములా రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా లక్ష్మీదేవికి పూజ చేసి కార్యక్రమం ప్రారంభించారు. పాఠశాల డైరెక్టర్ దీపావళి ప్రాముఖ్యతను విద్యార్థుల కు తెలియజేశారు. చిన్నారులందరూ పాఠశాల ఆవరణలో బాణసంచా కాల్చి తమ ఆనం దాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ గుణశేఖర్, జెస్సీనా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** గ్రీన్ దీపావళితో పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని హైస్కూల్ హెచ్ఎం కెఎఎస్.నాగోజీరావు సూచించారు పాశర్లపూడి హైస్కూల్లో దీపావళి సందర్భంగా శనివారం విద్యార్థులు మట్టి ప్రమిదలను ప్రదర్శిం చారు. అనంతరం జీవ క్షేత్ర ఉపాధ్యాయులు సూరుమేను శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హరిత దీపావళి ఘనంగా నిర్వహించారు. నగరం మోడల్ స్కూల్లో హెచ్ఎం బావిసెట్టి నాగేశ్వ రరావు ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో ఎంఇఒ-2 మోకా వెంకన్నబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

దీపావళిని సురక్షితంగా జరుపుకోవాలి

ప్రజాశక్తి - అమలాపురం

దీపావళి పండుగను ప్రజలంతా సురక్షితంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. ఆయన జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణహిత దీపావళి అన్ని విధాల శ్రేయస్కరమని ఆయన తెలిపారు. దీపావళి పండగ మార్గదర్శ కాలను పాటిస్తూ సురక్షితంగా నిర్వహించుకోవాలన్నారు.

ప్రజలకు పండుగ శుభాకాంక్షలు

దీపావళి పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపు కోవడానికి చర్యలు తీసుకో వాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆర్‌డిఒ కె.మాధవి ఆదేశించారు. శనివారం ఆమె డివిజన్ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజ లందరూ దీపావళిని సురక్షితంగా జరుపుకోవడానికి చర్యలు తీసుకోవాలన్నారు, భద్రతా చర్యలు, నిబంధనల పాటింపు, తదితర అంశాలపై అన్ని మండలాల తహశీల్దార్లు, పోలీసు, అగ్నిమాపక శాఖ విద్యుత్ శాఖలు అవగాహన పె చాలన్నారు.

పొన్నాడ సతీష్‌కు నాయకుల పరామర్శ

ప్రజాశక్తి - అయినవిల్లి

ముమ్మిడివరం మాజీ ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ చిన్నాన పొన్నాడ జగన్నాథం ఇటీవల మరణించారు. శనివారం వైసిపి నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రటరీ చేట్ల రామారావు, మానేపల్లి వైస్ ప్రెసిడెంట్ ఉండ్రాజవరపు దుర్గారావు, కె.జగన్నాథపురం వైస్ ప్రెసిడెంట్ అకుమర్తి దుర్గారావు, పి.గన్నవరం మండల విద్యార్థి కమిటీ అధ్యక్షుడు కొండేటి సురేష్ బాబు, సోషల్ మీడియా అధ్యక్షుడు ఆకుమర్తి రమేష్, తొత్తరమూడి గోవింద్, వైసిపి సోషల్ మీడియా యాక్టివిస్ట్ మంద దుర్గారావు తదితరులు పొన్నాడ సతీష్‌ను పరామర్శించారు. అనంతరం పొన్నాడ జగన్నాథం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జయరాజ్ కుటుంబానికి ఎంఎల్ సి పరామర్శ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేటకు చెందిన వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్ తండ్రి లక్ష్మణరావు ఇటీవల ఆకస్మిక మృతి చెందారు. పితృవియోగంతో బాధపడుతున్న జయరాజ్ కుటుంబ సభ్యులను శనివారం ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ నాయకులు పరామర్శించారు. లక్ష్మణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జయరాజ్‌ను పరామర్శించిన వారిలో అమలాపురం జడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి, సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, నాయకులు గెడ్డం సురేష్ బాబు, నక్కా చంద్రశేఖర్, కుసుమే వెంకన్న, బూసి బుజ్జిదొర, మానే దుర్గ, యాళ్ళ చిన్న, అడపా రమేష్, గోలకోటి చిన్న తదితరులు ఉన్నారు.

జిఎస్‌టి తగ్గింపుపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - జగ్గంపేట

రవాణా శాఖ అధ్వర్యంలో శనివారం జిఎస్‌టి తగ్గింపుపై అవగాహనా ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ ఇన్‌స్పెక్టర్ కాశీ విశ్వేశ్వరరావు జిఎస్‌టి తగ్గింపుతో ప్రజలకు జరిగే మేలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హీరో షోరూం ప్రతినిధి వెలమర్తి సూర్యచంద్ర రమేష్, నక్కిన దొరబాబు, హోండా షోరూం ప్రతినిధి రొంగల వెంకటరమణ, సుజుకి ప్రతినిధి పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE : KAKINADA

O.S.No. 45 Of 2019

Between :
Cherukuri Venkateswara Rao ..Plaintiff
and
1.Bojja Durga and Others ...Defendant's
2nd Defendant: Beri Vijaya Babu, S/o. Apparao, age 55 years, Employee, D.No.64-35-143, Rajamahendravaram.

పై నెంబరు దావాలో మీరు 2వ ప్రతివాది అయ్యివున్నారు. మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబర్ దావా **ది. 10-11-2025 సం॥రం తేదీన** వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై దావా తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

MVJR ASSOCIATES,
BINDU SREE VEMURI, Advocates
D.No.70-7-16/9, T.S.R.Nagar, Road No.2, Beside Alayam Homes, Kakinada-5
Cell: 9491624206, 9346677673

In the Court of the V Addl. District Judge, Rajamahendravaram

G.O.P. No. 108/2025

(In the matter of Minors namely 1) Kudupudi Akshaya and 2) Kudupudi Sukumar, Children of Kudupudi Yuda Kumar, residents of D.No. 12-198, Vemagiri, Kadiyam Mandal, E.G.District)

Between:
Kudupudi Baby ***...Petitioner***
AND
Nil ***...Respondents***

పై నంబరులో 1) కుడుపూడి అక్షయ మరియు 2) కుడుపూడి సుకుమార్, ఇరువురు మైనరు అయినందున వారి తల్లిగారైన కుడుపూడి బేబి (పిటిషనర్) గారిని గార్డియన్‌గా అపాయింటు చేసి వేమగిరి గ్రామంలో ఆర్.ఎస్. నెం. 400/3 లో య. 1.78 సెంట్లులో దక్షిణం వైపు 0.59 సెంట్లులో 0.20 సెంట్లు అమ్మి మైనర్స్ తాలూకు బాగోగులు అనగా చదువు, పోషణ మరియు అభివృద్ధి నిమిత్తం అమ్ముటకు అనుమతి కోరుతూ పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. అందుకు ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల పై కోర్టులో వాయిదా రోజు అనగా **ది. 10-11-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు తెలుపుకొనవలెను.

సిహెచ్.వి.ప్రసాద్
జి.ఎస్.ఎస్.శ్రీనివాస్
పిటిషనర్ తరపు అడ్వకేట్స్
రాజమండ్రి

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నా క్లయింటు రాజమహేంద్రవరం మోడల్ కాలనీ, డో.నెం. 85-52-14 కాపురస్తుడు లేటు **అలవల వేంకటేశ్వర్లు గారి కుమారుడు అలవల లక్ష్మినారాయణ** నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు తన ఇంటి డోర్ నెం. 85-52-14 వద్ద నుండి ఒరిజనల్ డాక్యుమెంట్స్ కలర్ జిరాక్స్ తీసుకునే నిమిత్తం **ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెం. 4302/1984, Dt.25-05-1984, SRO,** రాజమండ్రి, ఒరిజినల్ మరియు లే-అవుటు ప్లాను సదరు దస్తావేజు మా క్లయింటు తండ్రి గారికి పేరున రిజిస్ట్రీ కాబడియున్నది. మరియు డాక్యుమెంట్ నెం.2 **దస్తావేజు నెం. 8014/1984, Dt.06-08-1984, SRO,** రాజమండ్రి, ఒరిజినల్ దస్తావేజు మరియు లే-అవుటు ప్లాను మా క్లయింటు తల్లి గారి పేరున రిజిస్ట్రీ కాబడియున్న దస్తావేజులు తన టూ వీలర్ మోటార్ వెహికల్‌పై **దివి. 10-10-2025 సం॥ తేదీన ఉదయం సుమారు 11 గంటలకు** కలర్ జిరాక్స్ తీయు నిమిత్తం ప్రకాష్‌నగర్ రాజమండ్రిలో గల కలర్ జిరాక్స్ షాపునకు చేరేసరికి మా క్లయింటు తాలూకు ఒరిజినల్ దస్తావేజులు కవర్ దారిలో పడిపోయినవి. ఎంత వెతికిన నా క్లయింటుకు దొరకలేదు.

కావున ఈ ప్రకటన వెలువడిన రెండు రోజులలోగా మా క్లయింటుకు ఎవరైన అందజేసినచో తగిన బహుమతిని పొందగలరు. తదుపరి క్లయిములు ఏమియును చెల్లనేరవు

నా క్లయింటు ఫోన్: 9299951011

B.A.H.S.కృష్ణ, అడ్వకేట్
డో.నెం.17-24-2, సీతంపేట
రాజమండ్రి, సెల్: 9603748086

CHANGE OF NAME

I, BHIMAVARAPU MANASA, W/o. Bhimavarapu Aruna Kumar, D.No. 11-4-78, Bridgepeta, Kovvur, W.G.Distrct, A.P., PIN: 534350. I have changed my name from **SEELAM MANASA** (Old Name) to **BHIMAVARAPU MANASA** (New Name). Hence forth Iam being called **BHIMAVARAPU MANASA,** W/o. Bhimavarapu Aruna Kumar, for all purpose.

పాసుపోర్టు పడిపోయినది

డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం మండలం, పొడగట్లపల్లి గ్రామానికి చెందిన గండి సత్యనారాయణ గారి కుమారుడు చిన శ్రీనివాస్ అను నేను ది. 13-10-2025 సం॥రం తేదీన నా పాసుపోర్టును నెం **M 3997722** తీసుకుని పొడగట్లపల్లి సెంటరులో జిరాక్సు తీయించి ఇంటికి వెళ్ళుచుండగా మార్గ మధ్యలో నా పాసుపోర్ట్ ఒరిజినల్ ఎక్కడో పడిపోయినది. నా పాసుపోర్టు కొరకు చుట్టు ప్రక్కల అంతా వెతికిన దొరకలేదు. దొరికిన యెడల కింది అడ్రస్‌కు ఇవ్వగలరు.

గండి చిన శ్రీనివాస్
పొడగట్లపల్లి గ్రామం, రావులపాలెం మండలం,
డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ : 98669 51513

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి - పి.గన్నవరం

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా తీసుకోవాలని, అప్పుడే భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణం నెలకొంటుందని సర్పంచ్ బొండాడ నాగమణి సూచించారు. ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ పర్యవేక్షణలో పి.గన్నవరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ పాలకవర్గం, సచివాలయ ఉద్యోగులుచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రత, వాయు కాలుష్యం, మరియు ఆరోగ్య సమస్యలకు గురించి అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో పంచాయతీ కార్యదర్శి ఎన్‌వివి.సత్యనారాయణ మూర్తి, ఎంపిటిసి, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్, తదితరులు

కనీస మద్దతు ధరకే విక్రయించాలి

ప్రజాశక్తి - గండేపల్లి

రైతులు కనీస మద్దతు ధరకే పంటను విక్రయించాలని జగ్గంపేట వ్యవసాయ అధికారి జి.శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు సిబ్బందికి, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు, కస్టోడియన్ అధికారులకు, రైస్ మిల్లర్లకు, సొసైటీ సిఇఒలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రైతు తన పంటను కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదని అన్నారు. .

పాస్‌పోర్ట్ పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం, పుల్లేటికుర్రు గ్రామం, చినలంక కాలనీకి చెందిన బుడితి విఘ్నేశ్వరి భర్త: ఈశ్వరరావు పాస్‌పోర్ట్ పడిపోయినది. పాస్‌పోర్ట్ నెం. **V6076586** ది. 08-10-2025వ తేదీన చినలంక కాలనీ ఇంటి వద్ద నుండి పుల్లేటికుర్రు సెంటర్ కు జిరాక్స్ వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో నా పాస్ పోర్టు పడిపోయినది. దొరికిన వారు ఈక్రింద అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్: బుడితి విఘ్నేశ్వరి
భర్త: ఈశ్వరరావు, చినలంక కాలనీ
డో.నెం. 1-70, పుల్లేటికుర్రు గ్రామం,
అంబాజీపేట మండలం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ : 9848159204

సర్టిఫికెట్స్ పడిపోయినవి

కాకినాడ జిల్లా, తొండంగి మండలం, కొత్త చోడిపల్లిపేట గ్రామానికి చెందిన కొవిరి అను, D/o. బొబ్బిలి అను నేను దానవాయిపేట నుండి కొత్త చోడిపల్లిపేట బస్సులో ప్రయాణం చేస్తుండగా నా యొక్క ఒరిజినల్ ఇంటర్‌మీడియట్ సర్టిఫికెట్స్ నెం. **1703155689** గల బ్యాగ్ మార్గం మధ్యలో పడిపోయినవి. ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

నా అడ్రసు:
కొవిరి అను, D/o. బొబ్బిలి
కొత్తచోడిపల్లిపేట,
కొత్త పెరుమాళ్ళపురం పంచాయతి,
తొండంగి మండలం, కాకినాడ జిల్లా
సెల్: 7207836566

పుట్టినరోజు ధ్రువీకరణ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నేను కొయ్యలమూడి వీర వెంకట శేషాద్రి శేఖర్‌బాబు, తండ్రి: రామన్న, తల్లి: మునికాంతం, ఇంటి నెంబరు: 1-87, ఆరికిరేవుల, కొవ్వూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా చెందిన దంపతులకు పుట్టిన తేది. 21-08-1965 సం॥లో 4వ కుమారుడుగా జన్మించినారు. ఈ తేదీన నాయొక్క స్కూల్ స్టడీ సర్టిఫికెట్ ననుసరించి ధ్రువీకరించబడినది. కావున నా జనన తేదీ ధ్రువీకరణపై ఎవరికైన ఏవిధమైన అభ్యంతరాలు ఉన్న నేటి నుండి 7 రోజులు లోపుగా కొవ్వూరు ఆర్డీవో, కొవ్వూరు మండలం తహశీల్దార్, ఆరికిరేవుల గ్రామపంచాయతీకి గాని తెలియచేయగలరు.

కొయ్యలమూడి వీర వెంకట శేషాద్రి శేఖర్‌బాబు
తండ్రి: రామన్న, డో.నెం. 1-87, ఆరికిరేవుల గ్రామం
కొవ్వూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 7729030045

పుట్టినరోజు ధ్రువీకరణ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నేను నిమ్మల వీర రాఘవులు, తండ్రి: సుబ్బారావు, తల్లి: రామలక్ష్మి, ఇంటి నెంబరు: 2-199, ఆరికిరేవుల, కొవ్వూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా చెందిన దంపతులకు పుట్టిన తేది. 15-07-1967 సం॥లో మొదటి కుమారుడుగా జన్మించినారు. ఈ తేదీన నాయొక్క స్కూల్ స్టడీ సర్టిఫికెట్ ననుసరించి ధ్రువీకరించబడినది. కావున నా జనన తేదీ ధ్రువీకరణపై ఎవరికైన ఏవిధమైన అభ్యంతరాలు ఉన్న నేటి నుండి 7 రోజులు లోపుగా కొవ్వూరు ఆర్డీవో, కొవ్వూరు మండలం తహశీల్దార్, ఆరికిరేవుల గ్రామపంచాయతీకి గాని తెలియచేయగలరు.

నిమ్మల వీర రాఘవులు
తండ్రి: సుబ్బారావు, డో.నెం. 2-199,
ఆరికిరేవుల గ్రామం, కొవ్వూరు మండలం,
తూ॥గో॥జిల్లా, సెల్: 9951965436

BEFORE THE HONOURABLE MOTOR VEHICLE ACCIDENT CLAIMS TRIBUNAL [IN THE COURT OF THE HONOURABLE 13TH ADDL.DISTRICT COURT: NARASARAO PET, PALNADU (DT); ANDHRA PRADESH
MVOP: 78/2023

BETWEEN
Marella Hari Krishna Chowdary...Petitioner
V/s.
1. Bikkana Jahnavi Chowdary,
2. The Oriental Insurance Co. Ltd., Rep. by its Divisional Manager,
3. Jitendra.
4. Makkena sowjanya
..Respondents.. 1 to 4.....

R1..Bikkana JAhanavi Chowdry, W/o Srinivas, Door No. 4-154, Tatipaka, Rajole Mandal, East Godavari Dist.533242, Mobil No. 7702022208.

In The above number MVOP: 78/2023 your are the Respondent No.1. Even Though the Honorable court sent the notice to you, You wantonly avoid to take notice. Hence, as per the Paper Publication what I am telling to you the above case stands Posted to for your appearance on 13-11-2025. Hence, on that day at about 10:30 AM you should appear before the Honourable court personally or through your Advocate for filing your objections, otherwise the Honourable court will decide The above insurance matter against your absence.

(As per the Orders of the Hon'ble Court)
Date of adjournment: 13-11-2025

K. Sangameswararao,
Petitioner Advocate,
Off: Near Municipal Office, NRT Center, Chilakaluripet-522 616, Palnadu Distict.
Mobile No.9912281014

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) అనపర్తి వారి కోర్టులో

I.A.No. 663/2025 in I.A.No. 253/2019 in O.S.No. 170/2019

Between:
కురెళ్ళ రామలింగేశ్వరరావు **...పిటిషనర్/ప్రతివాది**
మరియు
చిర్ల శ్రీనివాస రెడ్డి వగైరాలు **...రెస్పాండెంట్స్/వాదులు**

మొదటి రెస్పాండెంట్/వాది:
చిర్ల శ్రీనివాస రెడ్డి, S/o. వెంకట రెడ్డి, డోర్ నెం. 5-85, భవాని నగర్, వెంకటరత్నపురం, అనపర్తి, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

రెండవ రెస్పాండెంట్/వాది:
వెలగల రాజా రెడ్డి, S/o. హరి గోపాల రెడ్డి, డోర్ నెం. 3-566/14, సాయిరాం రెసిడెన్సి, బాబా నగర్, అనపర్తి, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

Section151 of C.P.C. ప్రకారం reopen the I.A.No. 253/2019 Notice

పై నెంబరు గ్రంథంలో మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను తీసుకొనక, అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టువారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం **ది. 29-10-2025** తేదికి వాయిదా అయి వున్నది. కావున మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లు **ది. 29-10-2025 తేదిన ఉదయం గం. 10-30 ని॥లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేనియడల సదరు మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లను పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియచేయబడినది.

వి. మోహనరావు
అనపర్తి పిటిషనర్/ప్రతివాది తరపు అడ్వకేట్
ది. 19-10-2025 సెల్ నెం: 99498 24687

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టు : నంద్యాల

E.A.No. 325/2024 in EP No. O.S. No: 83/2014

1.వాకా రాంప్రసాద్ పోతి వారసులు
2.వాకా పద్మావతి
3.వాకా రాజా వినయ్ కుమార్.
.....అర్జీదార్లు/ డి.హెచ్.ఆర్

V/S

ఇనమంపూడి లలిత ప్రసాదు తండ్రి సర్వేశ్వరరావు ఇంటి నెంబర్ 66-1-5 1 వెంకటపుర రామదాసు పేట, రాజమండ్రి టౌన్, తూర్పుగోదావరి జిల్లా.
...రెస్పాండంట్ /జె.డి.ఆర్

పై అర్జీలో రెస్పాండెంట్ కు U/S 5 ఆఫ్ లిమిటేషన్ యాక్ట్ నోటీస్

పై తెలిపిన రెండవ అర్జీదారుకు భర్త, మూడవ అర్జీదారుకు తండ్రి అయిన పోతి వాకా రాంప్రసాద్ బతికి ఉన్న కాలంలో రెస్పాండెంట్ అయిన నీ పైన నంద్యాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టులో O.S 83/2014 దావాను స్పెసిఫిక్ పెర్ఫార్మెన్స్ కింద దావా దాఖలు చేసి డిగ్రీ పొంది ఉంటున్నాడు. సదరు వాకా రాంప్రసాద్ బ్రతికివున్న కాలంలో అనారోగ్య కారణంగా అమలు అర్జీదాఖాలు చేసి ఉండలేదు. అతని వారసులు రెండవ మరియు మూడవ అర్జీదారులు అమలు వారసులుగా అమలు అర్జీదాఖలు చేయుటకు వారసులకు 972 రోజులు ఆలస్యం అయినది సదరు ఆలస్యం 972 రోజులు మన్నించి అమలు అర్జీ దాఖలు కు అనుమతించవలెనని పై నంబరు అర్జీ E.A. No. 325/2024 అర్జిదారులు దాఖలు చేసి ఉంటున్నారు. సదరు నెంబరు అర్జీలో ఎన్నిమార్లు నోటీసులు పంపించిననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు జారీ చేసి ఉన్నారు కావున పైకోర్టులో 03-11-2025 తేదిన ఉదయం 10:30 గం. కాలములో పైన తెలిపిన కోర్టులో స్వయంగా కానీ ఒకీలు ద్వారా కాని హాజరు అయి ఏవేని ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోనవలయును. అట్లు లేని యెడల మీ పరోక్షమున అర్జీ తీర్మానించబడునని ఇందు మూలంగా తెలుయజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది. 03-11-2025

ఇట్లు
K. **సుధాంసు రెడ్డి,**
డి.హెచ్.ఆర్ అడ్వకేట్, నంద్యాల,
Cell. 6302828849.

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) అనపర్తి వారి కోర్టులో

I.A.No. 662/2025 in O.S.No. 170/2019

Between:
కురెళ్ళ రామలింగేశ్వరరావు **...పిటిషనర్/ప్రతివాది**
మరియు
చిర్ల శ్రీనివాస రెడ్డి వగైరాలు **...రెస్పాండెంట్స్/వాదులు**

మొదటి రెస్పాండెంట్/వాది:
చిర్ల శ్రీనివాస రెడ్డి, S/o. వెంకట రెడ్డి, డోర్ నెం. 5-85, భవాని నగర్, వెంకటరత్నపురం, అనపర్తి, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

రెండవ రెస్పాండెంట్/వాది:
వెలగల రాజా రెడ్డి, S/o. హరి గోపాల రెడ్డి, డోర్ నెం. 3-566/14, సాయిరాం రెసిడెన్సి, బాబా నగర్, అనపర్తి, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

Section 5 of Limitation Act ప్రకారం Notice

పై నెంబరు గ్రంథంలో మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను తీసుకొనక, అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టువారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం **ది. 29-10-2025** తేదికి వాయిదా అయి వున్నది. కావున మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లు **ది. 29-10-2025 తేదిన ఉదయం గం. 10-30 ని॥లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేనియడల సదరు మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లను పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియచేయబడినది.

వి. మోహనరావు
అనపర్తి పిటిషనర్/ప్రతివాది తరపు అడ్వకేట్
ది. 19-10-2025 సెల్ నెం: 99498 24687

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో

O.S.No.49/2005

Between:-
ఉంగరాల నారాయణ మూర్తి (డైడ్) వగైరాలు **...వాదులు**
మరియు
కొప్పిశెట్టి సత్యనారాయణ (డైడ్) వగైరాలు **...ప్రతివాదులు**

To.
8. కొప్పిశెట్టి శ్రీనివాసు, S/o లేటు సత్యనారాయణ, లంకా ఆఫ్ ఠాణేలంక గ్రామం, ముమ్మిడివరం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
9. భూసారపు అలివేలు W/o. వెంకటేశ్వరరావు, పంచాయితీ దగ్గర, లంకా ఆఫ్ ఠాణేలంక గ్రామం, ముమ్మిడివరం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
10. నల్లా ఏసమ్మ D/o కొప్పిశెట్టి సత్యనారాయణ పంచాయితీ ఆఫీసు దగ్గర, లంకా ఆఫ్ ఠాణేలంక గ్రామం, ముమ్మిడివరం మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.

దావా షెడ్యూలు ఆస్తి వాది పేర డిక్లేర్ చేయమని కోరుచూ మరియు ప్రతివాదుల నుండి స్వాధీనం యిప్పించవలసినదిగా 8, 9, 10 ప్రతివాదులు మరియు యితర ప్రతివాదుల పైన దావా పై కోర్టులో దాఖలుచేయగా సదరు 8, 9, 10 ప్రతివాదులకు కోర్టు ద్వారా సమన్లు అమలు జరగనందున కోర్టు వారు దావా సమన్లు పేపరు ప్రకటన ద్వారా అమలు జరుపుటకు గాను ఉత్తర్వులు యిచ్చియున్నారు. **ది. 30-10-2025 సం॥** తేదీన 8, 9 మరియు 10 ప్రతివాదులు పైన తెల్పిన వారి కోర్టులో ఉదయం **గం॥ 10.30ని॥లకు** స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలున్న ఎడల తెలియపరచుకొనవలెను.

C.V.సూర్యనారాయణ
వాది తరపు న్యాయవాది
అమలాపురం అమలాపురం
ది.16-10-2025 సెల్.9000706132

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) అనపర్తి వారి కోర్టులో

I.A.No. 664/2025 in O.S.No. 170/2019

Between:
కురెళ్ళ రామలింగేశ్వరరావు **...పిటిషనర్/ప్రతివాది**
మరియు
చిర్ల శ్రీనివాస రెడ్డి వగైరాలు **...రెస్పాండెంట్స్/వాదులు**

మొదటి రెస్పాండెంట్/వాది:
చిర్ల శ్రీనివాస రెడ్డి, S/o. వెంకట రెడ్డి, డోర్ నెం. 5-85, భవాని నగర్, వెంకటరత్నపురం, అనపర్తి, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

రెండవ రెస్పాండెంట్/వాది:
వెలగల రాజా రెడ్డి, S/o. హరి గోపాల రెడ్డి, డోర్ నెం. 3-566/14, సాయిరాం రెసిడెన్సి, బాబా నగర్, అనపర్తి, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

Order XXI Rule XXVI(i) C.P.C. ప్రకారం to grant stay Notice

పై నెంబరు గ్రంథంలో మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను తీసుకొనక, అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టువారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం **ది. 29-10-2025** తేదికి వాయిదా అయి వున్నది. కావున మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లు **ది. 29-10-2025 తేదిన ఉదయం గం. 10-30 ని॥లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేనియడల సదరు మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లను పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియచేయబడినది.

వి. మోహనరావు
అనపర్తి పిటిషనర్/ప్రతివాది తరపు అడ్వకేట్
ది. 19-10-2025 సెల్ నెం: 99498 24687

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) అనపర్తి వారి కోర్టులో

I.A.No. 661/2025 in O.S.No. 170/2019

Between:
కురెళ్ళ రామలింగేశ్వరరావు **...పిటిషనర్/ప్రతివాది**
మరియు
చిర్ల శ్రీనివాస రెడ్డి వగైరాలు **...రెస్పాండెంట్స్/వాదులు**

మొదటి రెస్పాండెంట్/వాది:
చిర్ల శ్రీనివాస రెడ్డి, S/o. వెంకట రెడ్డి, డోర్ నెం. 5-85, భవాని నగర్, వెంకటరత్నపురం, అనపర్తి, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

రెండవ రెస్పాండెంట్/వాది:
వెలగల రాజా రెడ్డి, S/o. హరి గోపాల రెడ్డి, డోర్ నెం. 3-566/14, సాయిరాం రెసిడెన్సి, బాబా నగర్, అనపర్తి, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

Order IX Rule XIII C.P.C. ప్రకారం set-aside decree judgement Notice

పై నెంబరు గ్రంథంలో మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను తీసుకొనక, అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టువారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ది. 29-10-2025 తేదికి వాయిదా అయి వున్నది. కావున మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లు ది. 29-10-2025 తేదిన ఉదయం గం. 10-30 ని॥లకు తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేనియడల సదరు మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లను పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియచేయబడినది.

వి. మోహనరావు
అనపర్తి పిటిషనర్/ప్రతివాది తరపు అడ్వకేట్
ది. 19-10-2025 సెల్ నెం: 99498 24687